## దోమల నివారణకు గాంబూషియా చేపలు

బత్తలపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త



మురికి నీటిలో చేపపిల్లలను వదులుతున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

మండల పరిధిలోని సంజీవపురం గ్రామంలో బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది దోమల నివారణకు మురికి నీటి గుంతలలో గంబూషియా చేపపిల్లలను వదిలారు. మంగళవారం ధర్మవరం సబ్‌యూనిట్ అధికారి జయరామనాయక్, సిహెచ్ఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో సంజీవపురం గ్రామంలో నీరు నిల్వ వున్న ప్రదేశాలలో 15000ల గంబూషియా చేపపిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు నిల్వ వున్న చోట దోమలు గుడ్లు పెట్టి వాటిద్వారా తిరిగి సంతానోత్పత్తిని అభివృద్ధి చేస్తాయన్నారు. దోమలు వ్యాప్తి చెందడం వలన ప్రజలు విషజ్వరాల భారిన పడి ఇబ్బందులు పడేవకాశం వుందన్నారు. ఈ చేప పిల్లలను మురుగు నీటిలో వదలడం వలన దోమగుడ్లను తిని దోమల వ్యాప్తి జరగకుండా చేస్తాయన్నారు. దోమ పుట్టకూడదు, దోమ కుట్టకూడదు అనే కాన్సెప్ట్‌తో వైద్య, ఆరోగ్య సంస్థ పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ తిరుపాల్‌నాయక్, ఏఎన్ఎం శ్రీలత తదితరులు వున్నారు.

## ఆముదంలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త



పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

ఖరీఫ్ సీజనులో రైతులు సాగుచేసిన ఆముదం పంటలో అధికారులు పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. మంగళవారం మండలంలోని గరిశనపల్లి గ్రామంలో రైతు రంగారెడ్డికి చెందిన 78.2సర్వేనెంబరులో 10ఇంటు10 కొలతలతో డిప్యూటి ఎస్ఓ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాలు చేసినట్లు ఏఈఓ ఉపేంద్రరెడ్డి తెలిపారు. ఈ ప్రయోగంలో దిగుబడి 5కేజీల250గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ డివిజన్ కోఆర్డినేటర్ చంద్ర, ఇన్సూరెన్స్ అధికారులు మంజునాథ్, మహేష్, చాంద్‌బాషా, ఎంపిఈఓ రవికుమార్ రైతులు పాల్గొన్నారు.

## ఉచిత పంట బీమా పథకం ఖరీఫ్-2024 వరకే పరిమితం

**-రబీ నుంచి అమలులో ఫసల్ బీమా, వాతావరణ ఆధారిత బీమా**

**-విలేఖరులతో ఉరవకొండ మండల వ్యవసాయాధికారి జి.శుభకర్**

ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

ఉచిత పంటల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్-2024 వరకే పరిమితం చేసిందని రబీ పంట కాలం నుండి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత బీమా పథకాలు అమలులోకి వచ్చాయని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. మారిన నిబంధనలు, కొత్త బీమా పథకాల అమలు మేరకు రైతులే బీమా ప్రీమియం కట్టుకునే వెసులుబాటు లభించిందన్నారు. రైతులు సచివాలయంలోగాని, మీసేవ కేంద్రాల్లోగాని ప్రీమియం చెల్లించవచ్చున్నారు. రబీ పంట కాలం నుంచే గ్రామం యూనిట్ ఆధారంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా అమలు చేయడం జరుగుతుందని దీనికిగాను రైతులు ఎకరాకు 450 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, మండలం యూనిట్‌గా వరి, జొన్న, మొక్కజొన్న, వేరుశెనగ పంటలకు వరుసగా హెక్టారుకు వరుసగా 1,575, 788, 1,313, 1,200 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పంటలు వేసిన రైతులు ఈనెల 15 నుండి డిసెంబర్ 15 వరకు ప్రీమియం చెల్లించవచ్చున్నారు. రాబోవు ఖరీఫ్ సీజన్ నుంచి గ్రామం యూనిట్‌గా కంది పంటకు బీమా అమలు జరుగుతుందని ఎకరాకు 80 రూపాయలను రైతు చెల్లించాలని, మండలం యూనిట్‌గా వరి, జొన్న, మొక్కజొన్న, ఆముదం, మిరపలకు ఎకరాకు వరుసగా 410, 210, 330, 200, 1,440 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంద్నారు. ఖరీఫ్ సీజన్‌లో వాతావరణ ఆధారిత బీమా కింద వేరుశెనగ, పత్తి, దానిమ్మ, చీని, అరటి, టమోటా పంటలకు ఎకరాకు 640, 1140, 3,750, 2,750, 3,000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులు ఈ విషయాలను గమనించి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఏవో జి.శుభకర్ కోరారు.

## సామూహిక బిందు సేద్యానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

**-తెలుగుదేశం పార్టీ నాయకులకు విన్నవించిన సీపీఎం నాయకులు**

ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త



టీడీపీ నాయకులకు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

నీటి పారుదల ప్రాజెక్టుల పెండింగ్ పనుల పూర్తికు, సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి నియోజకవర్గంలో సామూహిక బిందు సేద్యం పథకం అమలకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ఆ దిశగా రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతూ సీపీఎం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులకు వినతిపత్రం అందజేశారు. పార్టీ పిలుపు మేరకు మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు వెళ్లిన సీపీఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, నాయకులు బి.జ్ఞానమూర్తి, శీనప్ప, సిద్దప్ప, కుళ్లాయప్ప తదితరులు టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, చాబాల మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామికు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం నాయకులు మాట్లాడుతూ హెచ్ఎల్‌సీ ఆధునీకరణకు 500 కోట్లు, తుంగభద్రకు కొత్త గేట్ల ఏర్పాటుకు 2,100 కోట్లు, హంద్రీనీవా వెడల్పుకు 700 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లోవున్న హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణం పూర్తికు, సామూహిక బిందు సేద్యం ద్వారా 50వేల ఎకరాలకు నీటిని అందించడానికి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించి నిధులు కేటాయించాలని విన్నవించారు.

## ఆటో డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండిలి డిఎస్పీ రవిబాబు

కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 05 ప్రభాతవార్త:



ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న డిఎస్పీ రవిబాబు

కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో పట్టణంలో ఉన్న ఆటోడ్రైవర్లకు డిఎస్పీ రవిబాబు రోడ్డు ప్రమాదాలపై పలు విషయాలని తెలిపారు. ప్రధానంగా పట్టణంలో ఆటో నడుపుకుంటున్న వారు తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలన్నారు. ఆటో ఆల్‌ఓకే కలిగి ఉండాలన్నారు. ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఆటో నడపాలని ఆటోకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటరమణ, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# రావడం, పోవడంతోనే సరిపోతోంది.. సమస్యల పరిష్కారమెప్పుడు..?!

**-మండల సమావేశంలో అధికారులను నిలదీసిన ప్రజా ప్రతినిధులు -ప్రజలు ఇంకెన్నాళ్ళు కలుషిత నీరు తాగాలన్న వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు**

**-మోటారు ఎత్తుకెళ్లి అమ్ముకున్నా చర్యలు తీసుకోలేదన్న వ్యాసాపురం సర్పంచ్ -మండల సర్వసభ్య సమావేశంలో ఏకరవు పెట్టిన ప్రజా సమస్యలు**



సమావేశంలో సమస్యలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ చందా చంద్రమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.సి.ఐజయ్యను నిలదీస్తున్న వ్యాసాపురం సర్పంచ్ కె.సీతారాములు, సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త

సమావేశాలకు రావడం, పోవడంతోనే సరిపోతోందని ఏఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోవడంలేదని ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారుల వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ ఎం.నరసింహులు అధ్యక్షతన, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరుగగా జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా ఇతర శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరయ్యారు. సమావేశ అజెండాలోని తాగునీటి సరఫరా అంశంపై సుదీర్ఘ చర్చ కొనసాగింది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.సి.ఐజయ్య నీటి పరఫరాపై వివరిస్తున్న క్రమంలో నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని ఫిల్టర్ బెడ్లకు మరమ్మతులు చేయకపోవడంతో రోజూ ప్రజలు కలుషిత నీరు తాగి రోగాల బారిన పడుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ చందా చంద్రమ్మ ప్రశ్నించారు. స్కీమ్‌లోని రాయంపల్లి చెరువులోకి నీటిని ఎందుకు నింపడంలేదని వ్యాసాపురం సర్పంచ్ కె.సీతారాములు నిలదీశారు. ఫిల్టర్ బెడ్లను కొందరు ధ్వ ంసంచేసి పొలాలకు నీటిని మళ్లించుకొంటున్నారని తాను పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినా డిపార్టుమెంట్ పరంగా మీరు ఎందుకు చొరవ తీసుకోరని ప్రశ్నించారు. మా గ్రామాలకు నీటిని పంపింగ్ చేసే 25హెచ్‌పీ సామర్థ్యంగల మోటారును సీపీడబ్ల్యూ స్కీమ్ సబ్ కాంట్రాక్టర్ మహానందరెడ్డి అమ్ముకున్నాడని ఆయనపై ఎందుకు కేసు పెట్టలేదన్నారు. దీంతో స్పందించిన ఏఈ కె.సి.ఐజయ్య మాట్లాడుతూ పట్టణానికి ప్రస్తుతం 5 నుంచి 7 రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నామని ప్రస్తుతం హెచ్ఎల్‌సీ నీటిని స్కీమ్‌లకు వినియోగించడం జరుగుతోందని హెచ్ఎన్ఎస్ఎస్ నీటిని కూడా వినియోగించుకోవడానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రణాళిక తయారుచేసి తగిన సూచనలు చేశారని ఆ పనులు చేపడుతున్నామన్నారు. స్కీమ్‌లో మైక్రో ఫిల్టర్ బెడ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. విద్యాశాఖపై చర్చ జరుగగా ఎంఈఓ-2 రమాదేవి పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు అపార్డు కార్డులను జారీ చేయడం జరుగుతోందని ఈ ప్రక్రియ కొనసాగుతోందని, కార్డు ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప సమావేశాలకు రారని ప్రైవేటు పాఠశాలల్లో నిర్బంధ ఫీజుల వసూళ్లపై చర్యలు తీసుకోవడంలేదని వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్ వాపోయారు. విద్యుత్ సరఫరాపై జరిగిన చర్చలో ఆశాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ వివిధ అంశాలను వివరిస్తుండగా కలుగజేసుకున్న నెరమెట్ల సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి తుఫాన్ అంటూ గతనెల 15 నుంచి 20 వరకు గ్రామంలో త్రీపేజ్ కరెంటు లేకుండా చేశారని వాపోయారు. లత్తవరం సర్పంచ్ పి.వంశీకృష్ణ మాట్లాడుతూ దెబ్బతిన కరెంటు పోళ్ళ స్థానంలో కొత్త పోళ్లను ఏర్పాటు చేయలేదని, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరులోనూ అదే నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. వ్యవసాయశాఖపై చర్చలో ఏవో జి.శుభకర్ వివిధ అంశాలను వివరిస్తుండగా కలుగజేసుకున్న నెరమెట్ల సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి గత ప్రభుత్వం రైతులపై భారం పడకుండా పంటల బీమా ప్రీమియం పూర్తిగా చెల్లించేదని అయితే ప్రస్తుత ప్రభుత్వం రైతు కూడా తన వాటా కట్టేలా నిబంధనలు మార్చిందని తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1,100 కోట్లు రైతులపై భారం పడుతోందని వాపోయారు. వైద్య ఆరోగ్యంపై చర్చ జరుగగా స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ టి.సాహితి ఆసుపత్రుల్లో జరిగే ఆపరేషన్లు, కాన్పులను వివరిస్తుండగా కలుగజేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ చందా చంద్రమ్మ చిన్నపిల్లలకు వేసే వాక్సిన్ కూడా స్టాక్‌లేదని వెనక్కు పంపుతున్నారని ఇంత అధ్వాన్నమైతే ఎలా అని ప్రశ్నించగా స్టాక్ పైనుంచే రావడంలేదని డాక్టర్ వివరించారు. ఎంపీపీ ఎం.నరసింహులు మాట్లాడుతూ అజెండా కాపీలు సభ్యులందరికీ పంపాలని, అధికారులు సమావేశంలో చర్చించి అంశాలు, సభ దృష్టికి వచ్చిన సమస్యలపై తీసుకున్న చర్యలపై ప్రగతి నివేదికలను సమావేశం ప్రారంభంలోనే చదివి వినిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీడీఓ బి.వి.రవి ప్రసాద్ మాట్లాడుతూ అజెండా కాపీలు అందరికీ పంపుతామని కార్యాలయంలో అందరూ కొత్తవారు కావడంతో కొంత ఇబ్బందులు వచ్చాయని ప్రగతి నివేదికలు ఇవ్వని అధికారుల నుండి సంజాయిషీ అడుగుతామన్నారు. సమావేశంలో ఆద్యంతం ప్రజా ప్రతినిధులు సమస్యలను ఏకరవు పెట్టి అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ రవీంద్ర, ఆర్‌అండ్‌బీ ఏఈ కావ్య, ఏపీఓ విమల, రాకెట్ల, పి.కౌకుంట్ల పీహెచ్‌సీల వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్, డాక్టర్ అనికేత్, మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి, పశు వైద్యురాలు డాక్టర్ శ్రీవిద్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రబియా తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామి దేవాలయ నిర్మాణంకు 10 లక్షలు విరాళం

ధర్మవరం రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త



చెన్నం శెట్టి జగదీష్

పట్టణంలోని పిఆర్‌టి సర్కిల్‌లో గల శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో నూతన నిర్మాణ కట్టడాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ క్లబ్ సేవకులు, శ్రీనివాస నగర్ శ్రీ లక్ష్మివేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు చెన్నం శెట్టి జగదీష్, 10 లక్షల రూపాయల విరాళమును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పాండురంగ స్వామి ఆలయ కమిటీ వారు చెన్నంశెట్టి జగదీష్ ప్రసాద్ కుటుంబానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## తమ డిమాండ్లను పరిష్కరించండి

రామగిరి, నవంబర్ 5 ప్రభాతవార్త





వైద్యాధికారికి వినతిపత్రం అంజదేస్తున్న దృశ్యం

తమ డిమాండ్లను పరిష్కరించాలని రామగిరి 104 సిబ్బంది వైద్యాధికారికి డాక్టర్ పి.సరితకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, కుటుంబాలను పోషించటం చాలా కష్టంగా మారిందన్నారు. తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదన్నారు. కుటుంబాలను పోషించటం చాలా కష్టతరమవుతోందని వాపోయారు. 103 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం 50వేలు రూపాయలు ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృథా కుంకుడా చూడాలని 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓకు జిఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని డిఎస్సీ ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని ఉద్యోగులకు ఇన్సురెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 సంఘం జిల్లా ప్రధాన కార్యదర ఇశ బొడ్డు మోహన్‌బాబు, డ్రైవర్‌లు కె.బాబా ఓడెన్ డిఇఓ అక్కులప్ప పాల్గొన్నారు.

## అగళి ఎస్సీ కాలనీలో కొత్త బోరు తవ్వకం

అగళి, నవంబర్ 5 ప్రభాతవార్త



పూజ చేసి తవ్వకం ప్రారంభిస్తున్న జడ్పిటిసి

అగళి ఎస్సీ కాలనీ వాసులు నీటి సమస్యను ఎదుర్కొంటున్న దృష్ట్యా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్ సహకారంతో అగళి ఎస్సీ కాలనీలో కొత్త బోరు తవ్వకాన్ని జడ్పిటిసి ఉమేష్ పూజ చేసి ప్రారంభించారు. కాలనీ వాసులు తరచూ నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని వీరి దృష్టికి తీసుకుపోగా వారు రిగ్‌ను అగళి ఎస్సీ కాలనీకి పంపించి బోరును తవ్విస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి జయరామ్, మూర్తి, మాజీ సర్పంచు రవికుమార్, నాయకులు జయరామ్, కరియన్న, చిగనాగ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

**- యుటిఎఫ్ నేతలు**

రామగిరి, నవంబర్ 5 ప్రభాతవార్త



పోస్టర్లను విడుదల చేస్తున్న యుటిఎఫ్ నేతలు

యుటిఎఫ్ ఆవిర్భవించిన 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహజంచబోవు జిల్లా మహా సభలు ఈనెల 10న నిర్వహించనున్నట్లు ఆ సంఘం నేతలు పేర్కొన్నారు. కదిరి పట్టణంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరుగు మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి స్థానిక రామగిరి మండల యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించడం జరిగింది. రామగిరి మండలం కుంటిమద్ది ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పిఆర్‌సిని అమలు చేయాలని, బకాయిపడ్డ డిఎ, పిఎఫ్, ఎపిజిఎస్‌ఐసిలను వెంటనే విడుదల చేయాలని అప్లై చేసుకున్న ఇఎల్ఎస్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రామగిరి మండల నూతన కమిటీ అధ్యక్షులుగా బాలగొండ్ల శివయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎ.విజయ్‌కుమార్, రామగిరి మండల గౌరవ అధ్యక్షులుగా ఆర్.గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలుగా బి.పద్మజ, ఉపాధ్యక్షులుగా శివారెడ్డి, కోశాధికారిగా సురేష్, జిల్లా కౌన్సిలర్లుగా సకల చంద్రశేఖర్, ఇ.మల్లేష్, ఎం.ఆదినారాయణ, రామకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులుగా సి.తులసమ్మ, ప్రసాద్, మల్లికార్జున తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు ప్రకటించారు.

## మురడి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక మరియు సాంకేతిక అక్షరాస్యత సదస్సు

డి.హీరేహాళ్, నవంబర్ 05 ప్రభాతవార్త:



అవగాహన కల్పిస్తున్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీనివాసులు

మండలంలోని దొడగట్ట గ్రామంలో మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్థిక మంరియు అక్షరాస్యత సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలు గురించి అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన రూ.20 మరియు ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన 436ప్రతి సంవత్సరం చెల్లించాలన్నారు. అటల్ పెన్షన్ యోజన మరియు అగ్రికల్చర్ లోన్, డిజిటల్ లావాదేవీలు గురించిచి సంఘం సభ్యురాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీనివాసులు, తిప్పేస్వామి, బసవరాజు, రాము, సంఘం సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్‌లో జరుగు జాతీయ సమైక్యతా శిబిరంకు డాక్టర్ కొనంకి శ్రీధర్ కంటెంజెంట్ ఇంచార్జి గా ఎంపిక

కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 05 ప్రభాతవార్త:

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గంలో అర్థశాస్త్ర అధ్యాపకుడిగా మరియు ఎన్ఎస్ఎస్ పిఓగా పనిచేస్తున్న డాక్టర్ కె.శ్రీధర్ గుజరాత్ రాష్ట్రం, పాఠాన్ లోని హేమచంద్రాచార్య నార్త్ గుజరాత్ విశ్వవిద్యాలయంలో 7రోజులు పాటు(8-14నవంబర్)జరిగే నేషన్ ఇంటిగ్రేషన్ క్యాంపు(ఎన్‌ఐసి)కు ఆంధ్రప్రదేశ్‌నుండి ఎస్‌కెయూటైంకు కంటెంజెంట్ ఇంచార్జిగా పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు(5బాయ్స్+5మహిళలు)తో హాజరవుతున్నారు. జాతీయసమైక్యతా శిబిరం(ఎన్ఐసి)లో ఆంధ్రప్రదేశ్‌లోని సంస్కృతి, సంప్రదాయంలను, ప్రాంతీయ కళలను, నాటికలను బృందం నృత్యాలను అక్కడ ప్రదర్శిస్తారు. ఈసందర్భంగా కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ డి.జయరామ రెడ్డి మాట్లాడుతూ మా ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరుపున మా అధ్యాపకుడు ఎన్ఐసి గుజరాత్‌లో పాల్గొనడం మాకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎంవి.శేసయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ సూర్యనాగిరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి రవిశంకర్, అధ్యాపకులు శ్యాంప్రసద్, సూధాకర్, విద్యార్థిని, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 104 సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పుట్టపర్తి రూరల్ నవంబర్ 05 ప్రభాతవార్త



వైద్యాధికారికి వితని పత్రం ఇస్తున్న 104 సిబ్బంది.

104 సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి జోత్స్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది, డ్రైవర్లకు మూడు నెలల నుండి వేతనాలు ఇవ్వలేదని దాంతో కుటుంబాలను పోషించటం కష్టతరమవుతుందని తెలిపారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50వేలు రూపాలయల ఖర్చుతో నిర్వహించి ప్రజా ధనము వృధాకాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ డిఈఓకు జిఓ నెం 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారు కోరారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బొడ్డు మోహన్‌బాబు, డ్రైవర్ నరేష్ డిఈఓ లక్ష్మీపతి ఆశ కార్యకర్తలు తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## తుంగభద్ర ఎగువకాలువ ఆధునీకరణకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యేకు విన్నవించిన సిపిఎం పార్టీ నాయకులు**

గుంతకల్లు, నవంబర్ 5 ప్రభాతవార్త



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

తుంగభద్ర ఎగువ కాలవ ఆధునీకరణకు కృషి చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధునీకరణ పనులకు 500 కోట్లు ఖర్చు అవుతుందని నిపుణులు అంచనా వేశారన్నారు. త్వరలో జరగనన్న రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా ఆర్థికశాఖామంత్రిపై వత్తిడి తేవాలని కోరామన్నారు. హంద్రీనీవా కాలువను విస్తరించి నీటి సామర్థ్యాన్ని 10 వేల క్యూసెక్కులకు పెంచాలని పేర్కొన్నారు. అలాగే రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుండి నియోజకవర్గంలోని చెరువులకు నీరు నింపాలని కోరినట్లు తెలిపారు. దీనివల్ల గ్రామాల్లో వలసలు తగ్గి రైతులు వ్యవసాయం చేసుకునేందుకు ఉపయోగకరంగా వుంటుందని ఆయన తెలిపారు. వినతిపత్రం అందచేసిన వారిలో పట్టణ కార్యవర్గసభ్యులు మారుతిప్రసాద్, కసాపురం రమేష్, సాకే నాగరాజు, వైటిచెరువు రమేష్, తిమ్మప్ప, వున్నారు.

## వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవానికి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలిరండి

**- జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్**

గోరంట్ల, నవంబర్ 5 ప్రభాతవార్త



జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్

మండల కేంద్రంలోని చిత్రావతి నది ఒడ్డున అరుణ్‌ప్రకాష్‌రెడ్డి బిల్డింగ్‌లో బుధవారం మండల వైసిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నియోజకవర్గం ఇన్‌చార్జ్, వైసిపి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండల వైసిపి ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## డెంగ్యూ నివారణ కోసం చెరువుల్లో 10 వేల చేప పిల్లలు విడుదల

గోరంట్ల, నవంబర్ 5 ప్రభాతవార్త



చెరువులో చేపడలను వదులుతున్న వైద్యసిబ్బంది

జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు ఇటీవల వర్షాలు ఎక్కువగా కురిసి నీరు నిల్వ వుండి దోమలు ఎక్కువగా వృద్ధి చెంది డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం వుండడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా వాటి గుడ్లను, లార్వాలను తినే గంబూషియా చేపలను గోరంట్ల రావికుంట, కొండాపురం ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెడ్డిచెరువు కట్ట వద్ద దాదాపు 10 వేల చేప పిల్లలను వదలడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరంట్ల పంచాయతీ కార్యదర్శి సంజయ్, హిందూపురం మలేరియా సబ్‌యూనిట్ అధికారి శివన్న, గంగాధర్, సూపర్‌వైజర్ రసూల్, కార్యదర్శి సౌమ్య, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, జయరాం, శ్రీకాంత్, ఎఎన్ఎం మల్లేశ్వరి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో జ్యోతుల ఊరేగింపు

గోరంట్ల, నవంబర్ 5 ప్రభాతవార్త



జ్యోతుల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

మండలంలోని రెడ్డిచెరువుపల్లి పంచాయతీ పరిధిలోని గుత్తివారిపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా గంగమ్మజాతర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు ఇంటింటి నుండి జ్యోతులను నెత్తిన పెట్టుకుని భక్తిశ్రద్ధలతో గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ గ్రామ దేవత గంగమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు బూదిలి హరినాథ్, శరణు, గొల్లగోపాల్, అక్కులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వలస విఆర్‌ఏ మృతి

అమరాపురం, నవంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని వలస గ్రామ రెవెన్యూ పరిధిలో విఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్న మారప్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విన్సెంట్‌పాల్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం దహణ సంస్కారాల కోసం మృతుని భార్య గోవిందమ్మకు 15 వేల రూపాయలను అందచేశారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు గిరీష్, రవి, స్థానిక నాయకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

# ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



అధికారులు నిర్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ టీ.ఎస్.చేతన్

**పుట్టపర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ చట్టం దుర్వినియోగం కాకుండా పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్, ఆర్డీవోలు, నూతన కమిటీ సభ్యులు వీర నారాయణ, శ్రీనివాసులు, రామాంజినప్ప, ఉమాశంకర్ శ్రీనివాస్ నాయక్, గంగులయ్య, కృష్ణమూర్తి జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి శివరంగ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాము నాయక్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, పట్టు పరిశ్రమల శాఖ అధికారి పద్మమ్మ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, ఎల్ డిఎం రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తొలుత నూతనంగా నియామకమైన కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ స్థాయిలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలని, అధికారులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు చట్టపరంగా సకాలంలో న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్ కేసులతో పాటు వివాదాలు , భూ కబ్జాలు తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులపై రెవెన్యూ, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని తెలిపారు. అట్రాసిటీ చట్టం పై గ్రామస్థాయి నుంచి ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మహిళల భద్రత, ముఖ్యంగా పౌర హక్కుల అమలు తీరును క్షేత్రస్థాయిలో గమనించడానికి ప్రతినెల చివరి రోజున గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. కేసులను పరిష్కరించే క్రమంలో ఆయా శాఖలు సమన్వయం సహకారాలు చేసుకోవాలన్నారు. ఎఫ్ ఐ ఆర్ కేసు నమోదు, పరిహారం కేసు స్థాయి అంశాల్లో అలసత్వం ప్రదర్శించవద్దని కలెక్టర్ సూచించారు. ఇకపై త్రైమాసికంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా స్థాయి సమావేశాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు స్మశాన వాటికకు స్థలాలను గుర్తించుటకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని అన్ని సచివాలయాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ హెల్ప్ లైన్ నెంబర్ 14566ను నోటీసు బోర్డులో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలనికలెక్టర్ఆదేశించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వీర నారాయణ మాట్లాడుతూ నల్లమాడ మండలం ఎర్రవంకపల్లిలో స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పెడబల్లి తండా లో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కొందరు వ్యక్తులు తప్పుడు రిజిస్ట్రేషన్లను చేయించారని అడ్డగోలుగా భవనాలు నిర్మించుకున్నందున వాటినిరద్దుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమా శంకర్ మాట్లాడుతూ గోరంట్లలో ఎస్సీల స్మశానానికి అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని రస్తా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రామాంజనప్ప మాట్లాడుతూ పరిగి మండలం బీచుగాని పల్లి లో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రోత్సహించే దిశగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. కదిరి జౌవుకుల గ్రామంలో ఎస్సీ యువకుడు హత్యకు గురైనందున వారి కుటుంబాన్ని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని కోరారు. గంగులయ్య, కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎస్సీలకు స్మశాన వాటికలతో పాటు ఎస్సీ ఎస్టీ హాస్టల్లో భవనాల లో మౌలిక వసతుల కల్పన, శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటి స్థానంలో ప్రత్యామ్నాయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 2019 నుంచి 2024 వరకు 105 కేసులు ఉన్నాయని, ఇందులో పరిహారం కొరకు రూ.4కోట్ల 80 లక్షల రూపాయలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం కాగా, ఇందులో ఇప్పటివరకు రూ. 75 లక్షల రూ.35 వేల బడ్జెట్ కేటాయింపులు జరిగాయని సమావేశంలో తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, పెనుగొండ ఆనంద్ కుమార్, ధర్మవరం ఆర్డీవో మహేష్, కదిరి ఆర్డిఓ శర్మ, పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, కదిరి డి.ఎస్.పి శివ నారాయణస్వామి, హిందూపురం డి.ఎస్.పి. కెవి మహేష్, ధర్మవరం రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో చిన్న పిల్లలకు వేసే టీకాల కొరత..!

### -రెండు నెలలుగా సరఫరాకాని పెంట వాలెంట్, డీపీటీ బూస్టర్-1 టీకాలు

### -తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న పిల్లల తల్లిదండ్రులు


ఉరవకొండలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి




**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త**

చిన్న పిల్లల్లో రోగ నిరోధకశక్తిను పెంచి వారు వ్యాధుల బారిన పడకుండా అరికట్టడానికిగాను వేసే టీకాలు (వ్యాక్సిన్) ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గడిచిన దాదాపు రెండు నెలలుగా పెంట వాలెంట్, డీపీటీ బూస్టర్-1 టీకాల కొరత ఏర్పడటంతో పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇదేమని ఉరవకొండ సీహెచ్సీ మొదలు పీహెచ్సీల్లో అడిగితే పై నుంచి సరఫరా నిలిచిపోయిందని రాగానే సమాచారం ఇచ్చి పిల్లలకు టీకాలు వేయడం జరుగుతుందని అంటున్నారు. వివరాల్లోకి వెళితే...

జాతీయ వ్యాధి నిరోధక టీకాల పట్టికను అనుసరించి గర్భిణీ స్త్రీలకు, శిశువులకు, పిల్లలకు నిర్ధేశించిన రోజులు, వారాలు, నెలల్లో టీకాలు వేయాల్సి ఉంటుంది. అయితే గడిచిన దాదాపు 2 నెలలుగా ఆసుపత్రుల కు పెంట వాలెంట్, డి.పి.టి-బూస్టర్-1 టీకాలు సరఫరా కాక పోవడంతో పిల్లలకు టీకాలు వేయించడం కోసం ఆసుపత్రులకు వచ్చే తల్లిదండ్రులు వెనుదిరిగి తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. సాధారణంగా పెంట వాలెంట్ టీకాను 6, 10, 14 వారాలు వయసుగల శిశువులకు వేస్తారు. ఈ టీకా వేయడంవల్ల పిల్లల్లో న్యూమోనియా, కీళ్ళ వాతం, కండస్పరి, కోరింతదగ్గు, ధనుర్వాతం, కామెర్లు, క్యాన్సర్ అరికట్టబడుతాయి. అదేవిధంగా డి.పి.టి-బూస్టర్-1 టీకాను 16 నుంచి 24 నెలల వయసుగల పిల్లలకు వేస్తారు. ఈ టీకా వేయడంవల్ల కండస్పరి, కోరింత దగ్గు, ధనుర్వాతం అరికట్టబడుతుంది. అయితే ఈ రెండు టీకాల కొరతతో పిల్లల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే స్పందించి టీకాల కొరత తీర్చడానికి వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉంది.




పెంట వాలెంట్ వాక్సిన్, డీపీటీ బూస్టర్-1 వాక్సిన్

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం

## -జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి(కలెక్టరేట్),నవంబర్ 5, ప్రభాతవార్త**

జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే సేవలలో నిమగ్నమైన పారిశుద్ధ్య కార్మికుల భద్రత, సంక్షేమానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో త్రైమాసిక జిల్లా స్థాయి స్కావెంజర్ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, అధికారి శివరంగ ప్రసాద్, కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, గంగులప్ప, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి, ఎల్ డి ఎం రమణ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అపరిశుభ్ర వృత్తులను నిర్వహించే వారికి అవసరమైన మేరకు గ్లౌజులు, మాస్కులు తదితర వాటిని అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదివరకే గుర్తించిన పారిశుద్ధ్య కార్మికుల జాబితాను ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి తెప్పించుకొని రీ సర్వే చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి కమిషనర్ ప్రహ్లాద, పెనుగొండ కమిషనర్ శ్రీనివాసులు, మడకశిర కమిషనర్ రంగస్వామి, కదిరి కమిషనర్ కిరణ్ కుమార్, ధర్మవరం కమిషనర్ ప్రమోద్ కుమార్, హిందూపురం కమిషనర్ సంఘం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల పారదర్శకంగా నిర్వహించాలి.

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి( కల్చరల్), నవంబర్ 5, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

త్వరలో జిల్లాలోని నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు నిర్వహిస్తావ ని, ఆ ఎన్నికల్లో ఇరిగేషన్ అధికారులు అతి ఉత్సాహం చూపకూడదని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరములో జిల్లా జల వనరుల శాఖ ఆధ్వర్యంలో సాగునీటి సంఘం ఎన్నికల మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, ఈఈ రాధాకృష్ణ, డి ఈ గంగాధర్, ఆర్డీవోలు సువర్ణ, ఆనంద్ కుమార్, మహేష్, శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న తరహా మధ్యతరహా ప్రాజెక్టులు, చెరువులు కింద 230 స్థానాలకు సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల స్థానాలకు ఈనెల 23న ఎన్నికలు నిర్వహించేందుకు రెవెన్యూ, మైనర్ ఇరిగేషన్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో గొడవలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. జిల్లాలో సాగు నీటి సంఘాలు 230, ప్రాదేశిక నియోజకవర్గం 1476, మూడు ప్రాజెక్టులు, రైతులు సాగునీటి సంఘాల ఎన్నికలలో ఓటు ద్వారా తమ నిర్ణయాన్ని తెలియజేస్తారన్నారు. సీఏడీఏ కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాను తప్పులు లేకుండా తయారు చేయాలని, నోడల్ ఆఫీసర్లు జాబితాను సిద్ధం చేయాలని, మైనర్ ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరగాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు, మైనర్ ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# 21.8 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**పావగడ, నవంబర్ 5 ప్రభాతవార్త**


రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే హెచ్.వెంకటేష్

పావగడ నియోజకవర్గంలో 21.8 కోట్ల న ఇధులతో రోడ్ల నిర్మాణానికి మంగళవారంస్థానిక ఎమ్మెల్యే హెచ్.వి. వెంకటేష్ భూమి పూజ నిర్వహించారు. పావడగ చెళికెర రోడ్డు న ఇర్మాణం కోసం 10 కోట్ల నిధులతో శైలాపురం వద్ద భూమి పూజ నిర్వహించారు. 1.8 కోట్ల నిధులతో లింగదహళ్లి సాసలకుంట రోడ్డు నిర్మాణంకోసం లింగదహళ్లిలో భూమి పూజ నిర్వహించారు. 10 కోట్ల నిధులతో పావగడ అరసికెర రోడ్డు నిర్మాణానికి మంగళవాడలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని ప్రజల రుణం తీర్చుకుంటానని తాలూకా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కెపిసిసి మెంబర్ పాపన్న, ఏపిఎంసి మాజీ అధ్యక్షుడు డి.మంజునాథ్, పావగడ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు శంకర్రెడ్డి, కౌన్సిలర్ టెంకాయల రవి, ఎంఎల్ గోపి, కెహెచ్ ప్రకాష్, పిడబ్ల్యూడి ఎఇఇ అనిల్ ఉన్నారు.

# వల్లూరు గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షుడిగా ముత్యాలప్ప ఏకగ్రీవం

**పావగడ, నవంబర్ 5 ప్రభాతవార్త**


నూతన అధ్యక్షున్ని సన్మానించిన దృశ్యం

వల్లూరు గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షుడిగా ముత్యాలప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పావగడ తాలూకాలోని వల్లూరు గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షుడిగా కాంగ్రెస్పార్టీకి చెందిన ముత్యాలప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతకు మునుపు వున్న అధ్యక్షురాలు పద్మావతి తన పదవికి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న అధ్యక్ష స్థానానికి మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. వల్లూరు గ్రామ పంచాయితీలో 15 మంది మెంబర్లు ఉండగా ముత్యాలప్ప ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తహశీల్దారు వరదరాజులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్పార్టీ నాయకులు ఎగువపల్లి నాని, గ్రామ పంచాయితీ మాజీ అధ్యక్షులు చెన్నకేశవ, బాబు, సన్నకిష్టప్ప, బొమ్మయ్య, పి.రవి, భరత్, ముత్యాలు, గోవిందు, చక్రప్ప తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# డయాబెటిక్పై పెన్షనర్స్ భవనంలో అవగాహన సదస్సు

## - వైద్యనిపుణులు బైసాని మేఘన ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్

**గోరంట్ల, నవంబర్ 5 ప్రభాతవార్త**


విశ్రాంత ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్

మధుమేహం (డయాబెటిక్) నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యనిపుణులు బైసాని మేఘన ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి విశ్రాంత ఉద్యోగులకు అవగాహన కల్పించారు. గోరంట్ల పట్టణంలోని పెన్షనర్ల భవనంలో మంగళవారం అధ్యక్షులు రఘురారెడ్డి అధ్యక్షతన ప్రపంచ డయాబెటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల లయన్స్క్లబ్ అధ్యక్షులు బైసాని రాజేష్, ప్రిన్సిపాల్ భక్తవత్సలం, రెడ్డికేశవరెడ్డి, అగిసం నాగరాజు, శబరీష్, తదితరులు ఇందులో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ మేఘన మాట్లాడుతూ మధుమేహం నివారణ కోసం ప్రొటీన్స్ ఎక్కువగావున్న ఆకుకూరలు పలురకాల పండ్లుతీసుకోవాలన్నారు. శాఖాహార పదార్థాల్లో కొవ్వు శాతం తక్కువగా వుంటుందని తద్వారా షుగర్ లెవల్ తగ్గించుకునే అవకాశం వుంటుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిష్ దస్తగిరి, జబ్బార్, తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిమాండ్లు పరిష్కరించానలి కోరుతూ 104 ఉద్యోగుల వైద్యాధికారికి వినతి

**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త**


వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు

మండల పరిధిలోని ఎన్ఎస్ గేట్ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 104 ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కారం కోరుతూ మంగళవారం డా.రవినాయక్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదన్నారు. కుటుంబాలను పోషించటం చాలా కష్టతరమవుతోందని వాపోయారు. 103 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం 50వేలు రూపాయలు ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృథా కుంకుడా చూడాలని 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓకు జిఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని డిఎస్సీ ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని ఉద్యోగులకు ఇన్సురెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డు మోహన్బాబు, డ్రైవర్లు గణేస్, డిఈఓ పీజీ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హోం మంత్రిని కలిసిన మండల టిడిపి కన్వీనర్

**కనగానపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త**


హోం మంత్రి అనితకు బొకే అందిస్తున్న కన్వీనర్ యాతం పోతులయ్య

అనంతపురం నగరంలోని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాంపు ఆఫీసుకు విచ్చేసిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను మంగళవారం టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం సైనికుడిలా పని చేయాలని ఆమె తెలిపినట్లు మండల కన్వీనర్ యాతం పోతులయ్య తెలిపారు.

# విద్యార్థుల ఆకలి కేకలు ప్రభుత్వానికి వినబడటంలేదా..?!

## -జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజనం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ధర్నా

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త**


తహశీల్దార్ ఎస్.మహబూబ్బాషాకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉరవకొండ పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ భారీ ధర్నా నిర్వహించింది. జూనియర్ కళాశాలల విద్యార్థులతో పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం చేరుకొని ప్రధాన ద్వారం ముందు బైటాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి వెంకట్నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు హరుణ్ రషీద్, చందు మాట్లాడుతూ 2017-18లో టీడీపీ ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజన పథకం అమలు చేసిందని 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం పథకాన్ని రద్దు చేసిందన్నారు. గత ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే మధ్యాన్న భోజన పథకాన్ని పునరుద్దరిస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారని ఇప్పుడు అధికారంలోకి వచ్చి 5 నెలలు కావస్తున్నా అమలు చేయకపోవడం దారుణమన్నారు. అన్న క్యాంటిన్లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం విద్యార్థులకు భోజనం పెట్టడానికి ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. బడ్జెట్ సమావేశాల్లో మధ్యాన్న భోజనానికి నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లోవున్న విద్యా, వసతి దీవెన, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను కళాశాలలు, విద్యార్థుల ఖాతాల్లోకి జమ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహశీల్దార్ ఎస్.మహబూబ్బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, రాజేష్, లెనిన్, రాజేష్, కరుణాకర్, సాదిక్, మనోజ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దీపం-2 గ్యాస్ కనెక్షన్ గూర్చి అపోహాలకు గురి కావద్దు

## - సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ బి.రాము

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త**

వినియోగదారులు దీపం-2 ఉచిత గ్యాస్ సిలెండర్ల గూర్చి అపోహాలకు గురికావద్దని సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ బి.రాము సూచించారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత గ్యాస్ సిలెండర్ కోసం 2025 మార్చి 31 వరకు బుకింగ్ చేసుకోవచ్చన్నారు. గ్యాస్ సిలెండర్ పూర్తి ధర 872 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 47.95 రూపాయల రాయితీతో కలిపి లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో గ్యాస్ సిలెండర్ డెలివరీ అయిన 48 గంటలలోపు జమ చేయడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగివున్న ప్రతిఒక్క లబ్దిదారుడు దీపం-2 ఏడాదికి ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకానికి అర్హులేనన్నారు. ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, రేషన్ కార్డు, ఫోన్ నంబర్తో అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీపం గ్యాస్ సిలెండర్లు పొందడంపై ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు నేరుగా పిర్యాదు చేయవచ్చన్నారు. గ్యాస్ సిలెండర్ల బుకింగ్కై లబ్దిదారులు గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఆన్లైన్లో బుకింగ్ చేసుకుంటే సిలెండర్ను ఇంటివద్దకే డెలివరీ చేయడం జరుగుతుందని సీఎస్డీటీ బి.రాము వివరించారు.

# 200 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం

## -5 లీటర్లు నాటుసారా స్వాధీనం, మహిళ అరెస్టు

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త**


నాటుసారా బట్టీలను ధ్వంసం చేస్తున్న దృశ్యం

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ స్టేషన్ పరిధిలోని విడపనకల్లు కొండ గుట్టల ప్రాంతంలో మంగళవారం దాడులు నిర్వహించి నాటుసారా బట్టీలను, 200 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ ఆర్.రవిచంద్ర తెలిపారు. డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రాంమోహన్రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని సారా వండుతున్న విడపనకల్లుకు చెందిన గునక గంగమ్మ అనే మహిళను అరెస్టుచేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు వీరాస్వామి, పోతులయ్య, సిబ్బంది, బీఎంపీపీ సిబ్బంది పాల్గొన్నారు.

# వేరుశనగకట్టె వామికి దుండగులు నిప్పు

## - కాయలతో ఉన్న వేరుశనగకట్టె కాలిపోవడంతో రూ.75 వేలు నష్టం

**గోరంట్ల, నవంబర్ 5 ప్రభాతవార్త**

కాలిపోయిన గడ్డివామి



గోరంట్ల మండలంలోని బూగానపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతు సాకల నారాయణప్పకు చెందిన వేరుశనగకట్టె వామికి గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నిప్పుపెట్టడంతో తీవ్ర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనతో రెండు ఎకరాల్లో సాగుచేసిన వేరుశనగ కాయలతో కూడిన వామి కాలిబూడిద కావడంతో దాదాపు 75 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ చివర ఒడ్డుగుట్టదిన్నె ప్రాంతంలో బాధిత రైతు సాకల నారాయణప్ప తన సొంత వ్యవసాయపొలంలోని రెండు ఎకరాల్లో వేరుశనగ పంట సాగుచేశానని పంట పూర్తి కావడంతో పొలంలోనే వామి వేశానని అయితే సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టినట్లు తెలిపారు.

# ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించండి - సిఐటియు

**గోరంట్ల, నవంబర్ 5 ప్రభాతవార్త**


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఆశావర్కర్ల యూనియన్, సిఐటియు రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందం జీఒలు, సర్కులర్లు వెంటనే విడుదల చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కమలబాష డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశాడే సందర్భంగా వైద్యాధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం ఆశ వర్కర్ యూనియన్, సిఐటియు రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందం జిఒలు, సర్కులర్లు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, యూనియన్ నాయకురాలు శబరి, శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

